క్లుప్తంగా

వీరన్నపేట బీసీసేన గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

కొందుర్గు: జాతీయ బీసీసేన జిల్లేడ్ చౌదరిగూడ మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం వీరన్నపేట బీసీసేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సంజయ్య, ఉపాధ్యక్షులుగా యాదయ్య, రహీం, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, కార్యదర్శులుగా ఆనంద్‌గౌడ్, యాదయ్య, కోశాధికారిగా నర్సింలు ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు వారికి నియామకపత్రాలు అందించారు. కార్యక్రమంలో బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ, నాయకులు యాదగిరిగౌడ్, దామోదర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలిన శ్రేణులు



తెలంగాణ భవన్ వద్ద జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, నాయకులు

షాబాద్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతులకు చేసిన మేలు గురించి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో బహిరంగ చర్చకు వెళ్లిన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మద్దతుగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున నగరంలోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు. అనంతరం కేటీఆర్‌ను అవినాశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు బ్యాండ్ సెట్ అందజేత



బ్యాండ్ సెట్ అందజేస్తున్న విజయేందర్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిన్న చిల్కమర్రి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన విజయేందర్‌రెడ్డి బ్యాండ్ సెట్‌ను అందజేశారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆయన సూచించారు. అనంతరం దాతకు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో.. ప్రజల్లో సంతోషం

ఎమ్మెల్యే కాలె యాదయ్య



లబ్ధిదారుడు కృష్ణ ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు

చేవెళ్ల: పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో సామాన్య ప్రజల ఇళ్లలో సంతోషం వెల్లివిరిస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లిలో మంగళవారం లబ్ధిదారుడు జీవనోళ్ల కృష్ణ ఇంట్లో ఆయన సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేషన్ బియ్యం ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ బియ్యం ప్రతి ఒక్కరూ తింటున్నారని, గతంలో దొడ్డు బియ్యం ఇస్తే వాటిని అమ్ముకొని సన్నబియ్యం తినేవారన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మండల నాయకులు కృష్ణారెడ్డి, వసంతం, వెంకట్‌రెడ్డి ప్రతాప్‌రెడ్డి, రాములు, గోపాల్‌రెడ్డి, చాన్‌పాషా, బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, జగన్, తహసీల్దార్ కృష్ణయ్య, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

ఐదు తరగతులు.. ఒకే సారు

- 8 ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత
- ఒకే గదిలో కూర్చోబెట్టి బోధన
- విద్యార్థులకు అందని నాణ్యమైన విద్య
- పట్టించుకోని అధికారులు



నక్కలపల్లి పాఠశాలలో విద్యార్థులను ఒకే దగ్గర కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్య కొంతకాలంగా వేధిస్తోంది. ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా తగినంత మంది టీచర్లు లేకపోవడంతో బోధన కుంటుపడుతోంది. ప్రధానంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు నడిచే ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామంటూ అధికారులు చెబుతున్నా మాటలు నీటి మూటలుగా గానే మిగుతున్నాయి.

విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం..

మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. 2025–26కు సంబంధించిన విద్యాసంవత్సరం పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ప్రకారం ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1 నుంచి 5 తరగతులకు సంబంధించి పది మంది విద్యార్థులకు ఒక టీచర్, 60 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు, 61–90 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు టీచర్లు ఉండాలని నిర్దేశించింది. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పది మంది విద్యార్థులు ఆపై విద్యార్థులు ఉంటే పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు కొనసాగుతున్నారు. ఒకే తరగతి గదిలో ఐదు తరగతులకు సంబంధించిన విద్యార్థులను కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులకు పాఠాలు అర్థంకావడం లేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

ఎనిమిది పాఠశాలల్లో..

మొయినాబాద్ మండలంలో మొత్తం 32 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు కొనసాగుతున్నాయి. అందులో దాదాపు రెండు వేల మందికిపైగానే విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ 32 పాఠశాలల్లో ఎనిమిది బడుల్లో ఏక ఉపాధ్యాయుడితో బోధన సాగుతోంది. మండల పరిధిలోని నక్కలపల్లి, చాకలిగూడ, కాశీంబౌలి, సజ్జన్‌పల్లి, దేవులపల్లి, వీరన్నపేట్, నదీమ్‌నగర్ ఈ పాఠశాలల్లో పది మంది విద్యార్థుల కంటే ఎక్కువే విద్యనభ్యసిస్తున్నారు. కానీ పాఠశాలల్లో ఏక ఉపాధ్యాయుడు ఉండడంతో ఐదు తరగతులను కలిపి ఒకే తరగతి గదిలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులకు సరిగా పాఠాలు అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ విద్యాశాఖ విడుదల చేసిన ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన నిబంధనలు పాటించాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయుడిని నియమించాలి

నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగ అనే ఉపాధ్యాయురాలు ఐదు తరగతుల విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. 1 నుంచి 5వ తరగతి వరకు 25 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గత సంవత్సరం 17 మంది విద్యార్థులు ఉండగా.. బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఒకే టీచర్ క్లాసులు చెప్పడానికి ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వం మరో టీచర్‌ను నియమించాలి.

– లీల, పాఠశాల చైర్‌పర్సన్, నక్కలపల్లి

అధికారులకు తెలిపాం

మండలంలో 32 పాఠశాలలు ఉండగా.. అందులో ఎనిమిది బడుల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్న విషయం వాస్తవమే. చిన్నషాపూర్‌లో ఏడుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు సంపూర్ణంగా ఉన్నాడు. మిగతా ఏడు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10కిపైనే ఉంది. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని అధికారులకు తెలిపాం. ప్రభుత్వం ద్వారా ఆదేశాలు రాగానే నియమిస్తాం.

– మల్లయ్య, ఎంఈఓ

బీసీలపై నిర్లక్ష్య వైఖరి సరికాదు



నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరితో వారు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు మేకల వెంకటేశ్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లిలో బీసీ సేన మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా వజ్ర లింగం, అధ్యక్షుడిగా కుమ్మ లింగం, ఉపాధ్యక్షులుగా కావలి అంజయ్య, రవిశంకర్, ప్రధాన కార్యదర్శిగా మంగలి శ్రీకాంత్, కార్యదర్శిగా కావలి వీరేందర్, కోశాధికారిగా సదానందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖరప్ప, నరేష్, రవి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో

మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాంనగర్ కాలనీలో బీసీసేన పట్టణ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మిగౌడ్ ఆధ్వర్యంలో మహిళా కమిటీని ఎన్నుకున్నారు. నూతన మహిళా కమిటీ అధ్యక్షురాలిగా అనసూయ, ఉపాధ్యక్షురాలిగా కళ, ప్రధాన కార్యదర్శిగా మాధవి, కార్యదర్శిగా ప్రభ, కోశాధికారిగా పావని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సింధూర, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జూలై 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేసి వాటి స్థానంలో 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, సత్యం, శేఖర్‌గౌడ్, రామకృష్ణ, కృష్ణ, వెంకటరమణ, కృష్ణయ్య, నర్సింలు, రంగరాజన్‌కుమార్, సతీష్, శివకుమార్, వినీత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిహారం తేల్చాకే భూములు తీసుకోవాలి

సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



రైతులతో మాట్లాడుతున్న దేవేందర్

మొయినాబాద్: గోశాల ఏర్పాటుతో భూములు కోల్పోతున్న ఎనికేపల్లి రైతులకు పరిహారం తేల్చాకే ప్రభుత్వం భూములను తీసుకోవాలని సీపీఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని ఎనికేపల్లి భూముల వద్ద రైతులతో మాట్లాడి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా గోశాల పనులకు భూమిపూజ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేదంటే రైతులు కోరిన విధంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలంగా భూముల్లో సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమన్నారు. వెంటనే పరిహారం విషయాన్ని తేల్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగా స్పిరిటూల్ సైన్స్ మాస్టర్ జంగారెడ్డి



మాట్లాడుతున్న మాస్టర్ జంగారెడ్డి

మొయినాబాద్‌రూరల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా స్పిరిటూల్ సైన్స్ మాస్టర్, రిటైర్డ్ ఉద్యోగి జంగారెడ్డి అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా(మెడిటేషన్) సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని సూచించారు. ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జీవన శైలిలో సమతుల్యతకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, దినచర్యలో భాగంగా యోగాను భాగం చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని ఉన్నత రంగాల్లో స్థిరపడాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ ఆయన యోగా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, శైలజ, భాగ్యలక్ష్మీ, సుమిత్ర, నీలిమ, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్ భూములను కాపాడండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూదాన్ భూములను కబ్జాదారుల నుంచి కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సీపీఐ మండల 6వ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై సీపీఐ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, భూదాన్ భూములతో పాటు ఇతర మిగులు భూములలో అసైన్డ్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో కబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమించుకొని కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఒక్కటేనన్నారు. పార్టీ చరిత్ర ప్రజలకు తెలియజెప్పే విధంగా గ్రామాల్లో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా లింగంనాయక్, సహాయ కార్యదర్శులుగా పవన్‌చౌహాన్, రమేశ్‌తో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులు, 21 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య, నాయకులు చంద్రబాబు, గోవింద్‌నాయక్, రమేశ్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య

కేశంపేట: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఇన్‌చార్జి ఎంపీడీఓ కిష్టయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో స్కూల్ యూనిఫామ్స్ కుట్టు కేంద్రాలు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా పౌల్ట్రీ, డెయిరీ, పాడిపరిశ్రమ, ఎంటర్‌ప్రైజెస్, సోలార్ యూనిట్ల ఏర్పాటుకు లోన్‌లను అందిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ప్రభుత్వం సాయం అందిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన అకాంక్షించారు. బుధవారం గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను నిర్వహించాలని కోరారు. ఈ నెల 18వరకు మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం భగవంతు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, సీసీలు రాంచంద్రయ్య, మల్లేశ్, యాదయ్య, నర్సింహ, సిబ్బంది కవిత, వివిధ గ్రామాల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకుడు కృష్ణారెడ్డి

కొందుర్గు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి సూచించారు. ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎంతో కృషిచేస్తోందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. రాబోయే రోజుల్లో 60 మంది మహిళలను ఎమ్మెల్యేలను చేస్తామని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం సంతోషకరమైన విషయమన్నారు. కొందుర్గు మహిళా సమాఖ్యకు పెట్రోల్‌బంక్, గోదాం, మహిళా క్యాంటీన్లు మంజూరి చేసేందుకు కృషిచేస్తామని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం జయమాలిని, సీసీలు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి



డీఈకి వినతిపత్రం అందిస్తున్న మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్, రైతులు

కేశంపేట: మండల పరిధిలోని కొత్తపేటలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ మాజీ సర్పంచ్ కమ్లేకర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు రైతన్నలు షాద్‌నగర్‌లో డీఈ శ్యాంసుందర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామంలో గత కొన్ని నెలలుగా రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల కోసం డీడీలను తీసినట్టు వారు డీఈ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వ్యవసాయ, గృహ అవసరాలకు డీడీల నగదును సిబ్బంది అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. రైతులు చెల్లించిన డీడీలకు అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌లతో పాటుగా విద్యుత్ స్తంభాలను, వైర్లను అందించాలని ఆయన కోరారు. మండలంలో విద్యుత్ సిబ్బంది కొరత అధికంగా ఉందని, సిబ్బందిని నియమించి రైతులు, ప్రజలకు విద్యుత్ సేవల్లో ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై డీఈకి 21 పేజీల లేఖను అందించారు. దీనిపై స్పందించిన డీఈ పది రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, జగన్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు

షాద్‌నగర్: దేశవ్యాప్తంగా బుధవారం నిర్వహించే సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ పూర్తి మద్దతు ఇస్తుందని నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణ చట్టంతో పాటుగా 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుకు టీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం ప్రకటిస్తుందని పేర్కొన్నారు. సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

మాస్టర్ ట్రైనర్ ఇమాన్యుల్



సమావేశంలో బీఎల్‌ఓలతో అధికారులు

కేశంపేట: నూతన ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలని మాస్టర్ ట్రైనర్ ఇమాన్యుల్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట రైతువేదికలో మంగళవారం బీఎల్‌ఓలకు ఓటర్ల జాబితాపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అజాంఅలీతో పాటు మాస్టర్ ట్రైనర్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్నారు. బీఎల్‌ఓల పరిధిలో ఓటర్లు మరణిస్తే వారి పేర్లను తొలగించాలని సూచించారు. గ్రామానికి సంబంధించిన ఓట్లు వార్డుల వారీగా ఉండాలని, జంబ్లింగ్ పద్ధతిలో ఓట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు తదితర వివరాలకు సంబంధించిన ఫారంలను అందుబాటులో ఉంచుకోవాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపైనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్‌ఐ (ఎలక్షన్) బాలవర్ధన్, ఆర్‌ఐ నివేదిత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు



షాబాద్‌లో..

చేవెళ్ల: పేదల గుండెల్లో చిరస్మరణీయుడిగా చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంతం, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, రాములు, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, పాడు, మహేశ్ తదితరులు ఉన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత

షాబాద్: దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, వైఎస్సార్ అభిమాని రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు జనార్దన్‌రెడ్డి, చేవెళ్ల స్వామి, అన్వర్, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, అంజయ్య, జంగయ్య, గౌరీశ్వర్, మల్లేష్, రవి తదితరులు ఉన్నారు.

మహానేతకు నివాళి

షాద్‌నగర్: దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ ఇబ్రహీం ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, కరుణాకర్, బాల్‌రాజ్‌గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు విశ్వం, రఘునాయక్, జమ్రుద్‌ఖాన్, కృష్ణారెడ్డి, అందె మోహన్, రఘుమారెడ్డి, మసూద్‌ఖాన్, పురుషోత్తంరెడ్డి, ముబారక్‌అలీ, మాధవులు, జాంగారి రవి, శ్రీనివాస్‌యాదవ్, కావలి శ్రీశైలం, యాదయ్య, ప్రవీణ్, దిలీప్, శ్రీధర్, అన్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న నాయకులు